# శబ్ద ప్రమాణము

- ✓ <u>శబ్ద జ్ఞానము</u> – అనాప్తానుక్తవాక్యజనిత తదర్థ విజ్ఞానము. (ఆప్తులవారికానిచేత పలుకబడని పదముల సముదాయముచే పుట్టింపబడినది శాస్త్ర జ్ఞానము
- ✓ అట్టి జ్ఞానమునకు కరణము శబ్ద ప్రమాణము
- ✓ ఇంద్రియ దోషములు లేనదియు , ఈ వాక్యము బాధించునది అను జ్ఞానము లేనిదియనుగ వాక్యము శబ్ద ప్రమాణము
- ✓ నారాయణుడు వేదములు స్మరించి ఉపదేశించెను చెప్పబడుటచె వేదము నిత్యమనియు , అపౌరుషియమనియు సిద్ధించుటచే కరణదోషబాదక ప్రత్యయములు వేదవాక్యమునకు సంభావింపవు

**<u>వేదము</u>**

ఇష్ట ప్రాప్తికి అనిష్టనివృత్తికిని అలౌకికమగు ఉపాయమును బోధించునది

- పూర్వ భాగము ( సాధ్య ధర్మములు)
  - కర్మ ప్రతిపాదికము ( భగవదారాధనా రూపమగు కర్మను బోధించును)
- ఉత్తర భాగము (సిద్ధ ధర్మములు)
  - బ్రహ్మ ప్రతిపాదికము ( ఆరాధ్యుడగు బ్రహ్మను బోధించును)

**<u>రెండు భాగములును ధర్మమునే ప్రతి[పాడించునవి కనుక వెదమంతయు ఏకశాస్త్రము</u>**

శబ్ద

- కార్య రూపము
  - ఆత్మవా అరే ద్రష్టవ్యా
- అర్థబోధకత్వము
  - ✓ పితాతే సుఖామాస్తే
  - ✓ శ్యేనయాగాదిప్రతిపాదిక వేదవాక్యములను పమాణములే.

వేదము

- ఋగ్వేదము
  - వృత్తబద్ధ మంత్రము
- యజుర్వేదము
  - వృత్తబద్ధ భిన్నములగు మంత్రములు
- సామవేదము
  - గీత బద్ధములగు మంత్రము
- అధర్వణ వేదము
  - వృత్త,గీత బద్ధమూలగు సంమిశ్రిత మంత్రము


వేదము
మంత్రము
విధి
అర్థవాదము
ఆచరింప దగిన విషయమును బోధించునది
హితమును అనుశాసించు వాక్యము
విధిసిద్ధమైన ప్రవృత్తిని నిషేధాసిద్ధమైన నివృత్తిని ప్రోత్సాహించినది
✓ వాయుర్వైక్షేపిష్ఠా దేవతా
✓ ఋత్విగ్భ్యోరజతం నదేయం
అపూర్వవిధి
పరిసంఖ్యావిధి
నియమవిధి
గుణవాదము (పరకృతి)
అనువాదము (పురాకల్పము)
భూతార్థవాదము (అనునవీయము)
వ్రీహీన్ ప్రోక్ష ( ప్రోక్షణము విధింపబడినది) . ఎటువంటి ప్రయోజనము లేదు
“ఇమామగృబ్ణన్” పలుచోట్ల ఒక్కసారియే బ్రాప్తింపుచుండ నొక్కచోటనే ప్రాప్తింపుచేయుట
“సాగురుమేవాభిగచ్చేత్” కర్తవ్యము విధించుట
నిత్యవిధి
నైమిత్తిక విధి
కామ్యవిధి
సంధ్యావందనము / భాగవధారాధన
జాతకర్మదివిధి (నామకారణ)
జ్యోతిష్టోమాదివిధి ( కోరికల కోసం చేసేది)

## వేద- అంగములు

- ఛందస్సు
  - అనుష్టుప్ త్రిష్టుప్ మున్నగు ఛందుస్సులోను బోధించు శాస్త్రము
- కల్పము
  - శ్రౌత్రస్మార్తకర్మల ప్రయోగపద్ధతిందెల్పు శాస్త్రము కల్పము
- శిక్ష
  - వర్ణాత్మకము శిక్ష
- నిరుక్తము
  - అర్థమును ప్రతిపాదించునది నిరుక్తము
- జ్యోతిషము
  - అధ్యయన కాలమును తదర్థముల నాచరించు కాలమును నిర్ణయించు శాస్త్రము జ్యోతిష్యము
- వ్యాకరణము
  - శబ్దము స్వరము మున్నగువానినిసమ ర్థించునది వ్యాకరణము

## పురాణములు

- ✓ సర్గము
- ✓ ప్రతిసర్గము
- ✓ వంశము
- ✓ మన్వంతరము
- ✓ వంశానుచరితము

(విషయములు ప్రతిపాదించినది)

## పురాణములు

### సాత్వికములి

1. విష్ణు
2. నారద
3. భాగవత
4. గరుడ
5. పద్మ
6. వరాహ

విష్ణు మహత్యము ( ఉపాదేయములు, శ్రుతి విరుద్ధములు కావు)

### రాజసములు

7. బ్రహ్మాండ
8. బ్రహ్మవైవర్త
9. మార్కెండేయ
10. భవిష్య
11. వామన
12. బ్రహ్మ

బ్రహ్మ పిత్ర సరస్వతి మహత్యము. అనుపాదేయములు శ్రుతి విరుద్ధములు

### తామసములు

13. మత్స్య
14. కూర్మ
15. లింగ
16. శైవ
17. స్కాంద
18. ఆగ్నేయ

అగ్ని శివ మహత్యము. అనుపాదేయములు శ్రుతి విరుద్ధములు

## ప్రమాణములు

1. శ్రుతి
2. మన్వాది స్మృతులు
3. వేదాంగములు
4. ఉపబ్రాహ్మణములు (ఈతిహాస పురణములు)
5. ఆగమము
6. శ్రీపాంచరాత్రము
7. ధర్మశాస్త్రము (శాండిల్య, పరాశర, భరద్వాజ, వాసిష్ట, హారితదులు రచించిన
8. శిల్పము, ఆయుర్వేదము, గాంధర్వము (సంగీతము), నాట్యశాస్త్రము చతుషష్టి కళలు(ఉపయుక్త అంశము) - ఆరాధనకి పనికోచ్చే వరకు
9. ద్రావిడ ప్రబంధము
10. శ్రీభాష్యము
11. ఆకాంక్ష, యోగ్యత సన్నిధి అను లౌకిక వాక్యాలు

## ప్రమాణములు కానివి

1. యోగస్మృతి (హిరణ్యగర్భాది రచించినది)
2. సాంఖ్య స్మృతి – (కపిలుని రచించిన స్మృతి) ( గుణత్రయ వస్యులుఅగుటచే)
3. విరుద్ధాంశము ప్రమాణము కాదు

## శబ్దము

### ముఖ్యార్థమును బోధించునది ( ముఖ్య వృత్తి /అభిధావృత్తి)

**యోగము**

- ✓ "పాచకుడు" అనురీతిని అవయవార్ధనిరూపితమగు శక్తి

**రూఢి**

- ✓ "పంకజము" అనురీతిని సముదయార్ధరూపితమగు శక్తి

**యోగరూఢి**

### గౌణ వృత్తి

ముఖ్యార్ధము బాధితమగునపుడు ముఖ్యార్ధముతో సంబధముగల అర్ధమును బోధించు వృత్తి

**లక్షణ**

- ✓ గంగాయాం ఘోషః ( గంగా యందు కాదు గంగాతీరమున అని అర్ధము

**శబ్దము**

- ✓ దేవదత్తుడు సింహము (సింహమువంటివాడు

శబ్దము

- ✓ లౌకికములను వైదికములను అని ద్వివిధములగానున్న సమస్త వాక్యములు సవిసేష వస్తువును బోధించును, భేదమునే ప్రతిపాదించును
- ✓ వేదాంత జ్ఞానమువలన పదముల సంపుర్ణార్థమగు సర్వశరీరికపరమాత్మ బోధకత్వం తెలియనని భావము
- ✓ సర్వ శబ్దములును శరీరియగు నారాయణునే బోధించుననుట యుపపన్నమేయగును

ప్రమాణములు

| | |
|---|---|
| ✓ రామానుజ సిద్ధాంతము | ✓ ప్రత్యక్ష, అనుమాన , శబ్ద ప్రమాణములను ఆంగికరింతురు |
| ✓ చార్వాకులు | ✓ ప్రత్యక్ష ప్రమాణమును ఆంగికరింతురు |
| ✓ బౌద్ధులు, వైశేషికులు అనుబాదు తార్కికులు | ✓ ప్రత్యక్ష, అనుమాన ప్రమాణములను ఆంగికరింతురు |
| ✓ గౌతమప్రోక్తమైన న్యాయశాస్త్రము | ✓ ప్రత్యక్ష, అనుమాన, ఉపమాన , శబ్ద  ప్రమాణములను ఆంగికరింతురు |
| ✓ ప్రభాకరులు | ✓ ప్రత్యక్ష, అనుమాన, ఉపమాన , శబ్ద , అర్ధాపత్తి ప్రమాణములను ఆంగికరింతుర |
| ✓ భాట్టులు, శంకరాద్వైతులు | ✓ ప్రత్యక్ష, అనుమాన, ఉపమాన , శబ్ద , అర్ధాపత్తి, అనుపలబ్ధి ప్రమాణములను ఆంగికరింతుర |
| ✓ పౌరాణికులు | ✓ ప్రత్యక్ష, అనుమాన, ఉపమాన , శబ్ద , అర్ధాపత్తి, అనుపలబ్ధి, సంభవము, ఐతిహ్యాము, ప్రమాణములను ఆంగికరింతుర |

ప్రమాణమూలన్నియు, ఇది ఇట్టిది  అని వస్తురూపమును నిరూపించునవియేకనుక ఏ ప్రమాణము గూడ నిర్విశేషమును బోధింపజాలదు. నిర్విశేష వస్తువులుగూడ ఉండునని ప్రతివాదులు ఆందురు. ఆ వాదము స్వవచనవ్యాఘాతముక్రిందనే వచ్చును. ఏ ప్రత్యేకవిశేషములచేత బ్రహ్మము నిర్విశేషమనుచున్నావో, ఆ విశేషములు అందులోనున్నచో సవిశేషమే